ఆదివారం
5 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:80
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

## అప్పు తిరిగి చెల్లించండి

పాకిస్థాన్‌కు యూఏఈ ఆదేశం
చెల్లింపులెలా తర్జనభర్జనలో పాక్
ఇరాన్‌కు మద్దతు ప్రకటనే కారణమా?




2లో



# రాజధాని మరింత వేగం

- సకాలంలో పనులు పూర్తి చేయాలి - గ్రీన్ ఛానెల్ ద్వారా ఇసుక, గ్రావెల్- కాంట్రాక్టర్లతో సిఎం చంద్రబాబు

–అమరావతి బ్యూరో : రాజధాని అమరావతిలో మరింత వేగంగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సిఎం శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణమనేది ఒక కాంట్రాక్టు వర్కుగా చూడొద్దని, చరిత్రలో భాగస్వాములవుతున్నట్లుగా భావించాలని చెప్పారు. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించా లనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలని, నిర్మాణాలు నాణ్యతతో ఉండాలని, కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందేనన్నారు. నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానమంత్రితో ప్రారంభోత్స వం చేస్తామన్నారు. వా రా ని కి రూ. 941 కోట్ల విలు వైన పనులు పూర్తి కావాల్సి ఉందని, అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉందని, ఆలోగా చేపట్టాల్సిన పనులు చేయాలని, నిధుల కొరత లేదన్నారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని, ఆ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. కృష్ణా జిల్లాలో అటవీ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని అధికారులు చెప్పిన అంశంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని, ఎవరి ఒత్తిళ్లకూ గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల రాజధాని ప్రాంతంలో జరిగిన అగ్ని ప్రమాదాల ఘటన ప్రస్తావనకు రాగా.. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా అంటూ సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలొస్తున్నాయని, ఘటన జరిగిన తర్వాత సంస్థలు, అధికారులు తగిన రీతిలో స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంశాన్ని వక్రీకరించేలా కొందరు రాజకీయం

వివరాలు2లో..

## ఎల్డీఎఫ్ పతనానికి కౌంట్ డౌన్

కాంగ్రెస్, వామపక్షాలు అబద్ధాల కర్మాగారాలు
శబరిమల రైల్వే ప్రాజెక్టును పక్కన పెట్టేశారు
తీవ్రవాద శక్తులకు మద్దతునిచ్చారు
యూపీఏ కంటే ఐదురెట్లు ఎక్కువ నిధులిచ్చాం
క్రైస్తవులుండే రాష్ట్రాల్లో అభివృద్ధి చూపించాం
కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ



తిరువనంతపురం, ఏప్రిల్ 4: ఓటుబ్యాంకు కాపాడుకునేందుకు వామపక్షాలు, కాంగ్రెస్ తీవ్రవాద శక్తులకు మద్ధతు ఇస్తున్నాయని, హిందూ, క్రైస్తవ కుటుంబాలను బెదిరిస్తుంటే ఏం తెలియనట్లు నటిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నా రు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన శబరిమల రైల్వే ప్రాజెక్టును పక్కనపెట్టేశాయని విమర్శించారు. కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వ పతనా నికి కౌంట్ డౌన్ మొదలైందన్నారుకాంగ్రెస్, వామపక్షాలు అబద్ధాల కర్మాగారంగా మారాయని ప్రధాని ఆరోపించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం తి రువల్లలోని జరిగిన బహిరంగ సభలో ప్రధా ని మోదీ ప్రసంగించారు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ దశాబ్దాల పాటు అధికారంలో ఉండి రాష్ట్ర, ప్రజల

వివరాలు2లో..

## ట్రంప్ నియంత్రణలో ప్రధాని

కేరళ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ



తిరువనంతపురం, ఏప్రిల్ 4 : ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో ఉన్నారని, ఆయన్ను సర్ అని పిలుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమ ర్శించారు. కేరళం ఇడుక్కిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీ, లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. మోదీని ట్రంప్ నియంత్రిస్తున్నట్లే పినరయి విజయన్‌ను ప్రధాని నియంత్రిస్తున్నారని విమర్శిం చారులెఫ్ట్ ఫ్రంట్‌లో సిద్ధాంతాల కోసం ఏళ్లతరబడి పనిచేసిన వారు ఇప్పుడు పార్టీ వంచించిందని

వివరాలు2లో..

## అస్సాంలో మైనార్టీల ఓట్లే కీలకం



దిస్‌పుర్ : అస్సాంలో ఏప్రిల్ 9న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బంగ్లాదేశ్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా ముస్లింలదే. 2011 జనాభా లెక్కల ప్రకారం అస్సాంలో 34 శాతం మంది ముస్లిం జనాభా ఉంది. ఇప్పుడు అది 40 శాతానికి చేరినట్లు అంచనా. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అస్సాంలో 126 స్థానాలకుగాను 23 మంది ముస్లిం ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 722 మంది అభ్యర్థులు బరిలో నిలవగా.. ఇందులో 188 మంది ముస్లిం అభ్యర్థులు (దాదాపు 26 శాతం) ఉన్నారు. అయితే జనాభాతో పోలిస్తే అస్సాంలో ముస్లిం ప్రాతినిధ్యం తక్కువే అని చెప్పొచ్చు. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏంటంటే.. బిజెపి ప్రకటించిన 90 మంది అభ్యర్థుల్లో ఒక్క ముస్లిం కూడా లేరఅత్యధికం ఆ పార్టీ నుంచేపార్టీల వారీగా చూస్తే, ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎఐయుడిఎఫ్?) అత్యధికంగా 87 శాతం ముస్లిం

వివరాలు2లో..

## మీ రుణం తీర్చుకోవడం నా బాధ్యత

అభివృద్ధికి ఊతమిస్తాం: కేంద్ర మంత్రి కుమారస్వామి

కర్ణాటకలోని సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నమస్కరిస్తున్న మంత్రి లోకేశ్, కేంద్రమంత్రులు సంజయ్‌సేథ్, కుమారస్వామి



2లో

## త్వరలో నంది అవార్డుల ప్రదానోత్సవం

నాటకోత్సవాల నిర్వహణకు ప్రణాళికలు : మంత్రి దుర్గేష్



గుంటూరు : సినీ, రంగస్థల కళాకారులను గౌరవించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలోనే నంది అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నంది నాటకోత్సవాల నిర్వహణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నామని

వివరాలు2లో..

భారత్ వస్తున్న ఇరాన్

## చమురు నౌక చైనాకు మళ్లింపు..




ఇరాన్ :ముడిచమురును మనదేశానికి తీసుకువస్తున్న ఒక నౌక, ప్రయాణం మధ్యలో రూట్ మార్చి చైనా కు వెళ్తోందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ గమ్యస్థానం మారడానికి చెల్లింపులు కారణమని వాటి సారాంశం. దీనిపై తాజాగా భారత పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ స్పందించింది. నౌక దారి మళ్లడానికి చెల్లింపులు కారణం కాదని స్పష్టం చేసింది. చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందో తెలియకుండానే కొందరు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంది. నిర్వహణపరమైన సౌలభ్యాలు, ట్రేడ్ ఆప్టిమైజేషన్‌లో భాగంగా కొన్నిసార్లు నౌకలు గమ్యస్థానాలు మార్చుకుంటాయని వివరించిందికాగా.. భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు ట్యాంకర్ ‘పింగ్ షున్’ తన గమ్యస్థానాన్ని మార్చుకొని చైనా వైపు వెళ్తున్నట్లు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లర్ పేర్కొన్న సంగతి

వివరాలు2లో..

# అమెరికాకు భారీ ఎదురుదెబ్బ

ఒకే రోజులో రెండు యుద్ధవిమానాలను కూల్చేసిన ఇరాన్- ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్, ఏ-10 వార్థగ్ ఫైటర్ జెట్‌ను పేల్చేసిన ఐఆర్‌జీసీ
సురక్షితంగా బయటపడ్డ ఇద్దరు పైలట్లు, మరొకరి కోసం గాలింపు





టెహ్రాన్, ఏప్రిల్ 4: ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల్లో అమెరికా అనేక షాక్‌లను ఎదుర్కొంటోంది. ఒకే రోజు రెండు అమెరికా యుద్ధ విమానాలను ఇరాన్ కూ ల్చివేసింది. అదేవిధంగా రెండు హెలికాప్టర్లపై కూ డా దాడులు జరిగాయి. ఈ ఘట నల్లో ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని, మరొక పైలట్ గల్లంతైనట్లు సమా చారం. శుక్రవారం అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేసిందిఈ విమానంలో ఒక పైలట్, వెపన్ సిస్టమ్ అధికారి ఉన్నారు. అధికారులు ఒకరిని రక్షించామని, మరొకరి కోసం గాలింపు కొనసాగుతోందని అమెరికా, ఇజ్రాయెల్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే హోర్ముజ్ సమీపంలో ఏ-10 వార్థగ్ ఫైటర్ జెట్‌ను కూడా ఇరాన్ కూల్చేసింది. ఈ విమాన శకలాలు కువైట్‌లో పడినప్పటికీ, ఆ పైలట్ సు రక్షితంగా బయటపడ్డాడు మొదటి యుద్ధ విమానంలో గల్లంతైన పైలట్‌ను రక్షించడానికి రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు గాలింపు చేపట్టాయి. వీటిపైనా ఇరాన్ దాడి చేసింది. అయితే వీటిని తప్పించుకుని సురక్షితంగా

వివరాలు2లో..

అదుపు తప్పి బావిలోకి

## దూసుకెళ్లిన కారు

ఒకే కుటుంబంలో తొమ్మిది మంది దుర్మరణం
మృతుల్లో ఆరుగురు చిన్నారులు
మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఘట




ముంబై,:మహారాష్ట్రలోని నాసి క్ జిల్లాలో శు క్రవారం రాత్రి ఘోర ప్రమా దం చోటు చేసుకుంది. ఓ కారు బావిలో పడి తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యా రు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. అలాగే చనిపోయిన వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు డిండోరి ప్రాంతానికి చెందిన ఓ కు టుంబం మహారాష్ట్రలోని శివాజీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొంది. ఫంక్ష న్ ముగిసిన తర్వాత వారంతా కారులో తి రుగు ప్రయాణం కాగా మార్గమధ్యంలో ఈ ఘోర ప్రమాదం సంభవించింది.వీరు

వివరాలు2లో..

## భారత్ వస్తున్న ఇరాన్ చమురు నౌక చైనాకు మళ్లింపు..

మొదటి పేజి తరువాయి

తెలిసిందే. వాస్తవంగా శనివారంనాటికి గుజరాత్‌లోని వడినార్‌కు చేరుకోవాల్సి ఉంది. అయితే మళ్లీ ఇప్పుడు చైనాలోని 'డోంగ్యింగ్' గమ్యస్థానంగా ఉందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. "నౌకలోని ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్) ట్రాన్స్‌పాండర్ చూపిస్తున్న గమ్యస్థానమే అంతిమమని చెప్పలేం. ప్రయాణ సమయంలో అది ఎప్పుడైనా మారే అవకాశం ఉంటుంది" అని కొందరు పేర్కొన్న సంగతి తెలిసిందేమార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంక్‌లోకి చమురు లోడింగ్ చేశారని.. ఇందులో దాదాపు 6,00,000 బ్యారెళ్ల చమురు ఉండొచ్చని సమాచారం. గతంలో భారత్ ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5,18,000 బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా.. మే 2019 నాటికి అది రోజుకు 2,68,000 బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత, ఇరాన్‌పై అమెరికా ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయిప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో చమురు ధరలు తగ్గిద్దామన్న ఉద్దేశంతో ఇరాన్ చమురు కొనుగోళ్లపై ఆంక్షలను అగ్రరాజ్యం తాత్కాలికంగా (30 రోజుల పాటు) ఎత్తివేసింది. దీంతో 2019 తర్వాత మొదటిసారి ఇరాన్ నౌక భారత్ వైపు బయల్దేరినట్లు తొలుత ట్రాకింగ్ డేటా ప్రకారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో అది చైనా వైపు మళ్లడం చర్చనీయాంశమైంది.

## రాజధాని' మరింత వేగం

మొదటి పేజి తరువాయి

చేస్తున్నారని, ఇలాంటి పరిస్థి తుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారుమ్యాన్ పవర్ కొరత ఉందన్న కాంట్రాక్టర్లుపనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టు సంస్థల తీరుపట్ల సిఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేయడంతో మ్యాన్‌పవర్ విషయంలో కొన్ని ఇబ్బం దులున్నాయని సిఎం దృష్టికి కాంట్రాక్టర్లు తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా చాలామంది కార్మికులు అక్కడకు వెళ్లారని వివరించారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్‌పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి విని యోగించు కోవాలని సిఎం సూచించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నారని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి నారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి కె సురేష్‌కుమార్, సిఆర్‌డిఎ కమిషనరు విజరు రామరాజు పాల్గొన్నారు.

## అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లిన కారు

మొదటి పేజి తరువాయి

ప్ర యాణిస్తున్న కారు అదుపు రోడ్డు మీద నుం చి పక్కకు వెళ్లి నేరుగా బావిలో పడిపోయింది. కారులో నుంచి బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో కారులోని వారందరూ నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానిక అధికారులు, రెస్క్యూ టీమ్ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బావి పూర్తిగా నీటితో నిండి ఉండటంతో సహాయక చర్యల్లో తీవ్ర ఆటంకం కలిగాయి. క్రేన్ల సహాయంతో వాహనాన్ని బయటకు లాగడానికి గంటల సమయం పట్టింది.కారులో నుంచి తొమ్మిది మృతదేహాలను వెలికితీశా రు.ఈ ప్రమాదంలో మరణించిన వారిలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే(32), అతని భార్య రేష్మా(30), వారి కుమార్తె 10 ఏళ్ల రాఖీ అలియాస్ గుణవంతి, మేనకోడళ్లు 13 ఏళ్ల మా ధురి, 11 ఏళ్ల శ్రావణి ఉన్నారు.మృతులలో 32 ఏళ్ల ఆశా అనిల్ దర్గుడే, ఆమె కుమారుడు 11 ఏళ్ల శ్రేయాష్, కుమార్తె 14 ఏళ్ల సృ ష్టి, మేనకోడలు 7 ఏళ్ల సమృద్ధి కూడా ఉ న్నారు. బాధితులందరూ ఒకే ఉమ్మడి కు టుంబానికి చెందినవారు కావడం, జరిగిన నష్టం తీవ్రతను మరింత పెంచింది. పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## ట్రంప్ నియంత్రణలో ప్రధాని

మొదటి పేజి తరువాయి

ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌తో కుమ్మక్కయినందునే ఎల్డీఎఫ్ తన వామపక్ష భావ జాలాన్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ సై ద్ధాంతిక ప్రత్యర్థిగా ఎల్డీఎఫ్‌తో పోరాడేదని ఇప్పుడు ఎల్డీ ఎఫ్‌లో లెఫ్ట్ అనేదే లేకుండా పోయిందన్నా రు.ప్రధాని ఏ రాష్ట్రానికి వెళ్లినా మతం, ఆలయాల గురించి మా ట్లాడతారని, కేరళ విష యానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పరని, శబరిమల బంగా రం కేసు ఏమైందని నిలదీశారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పోరాడుతు న్నందుకు తనపై చాలాకేసులు పెట్టారని ఆయన తాను వెనక్కు తగ్గలేదన్నారు. కేరళ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.

# మీ రుణం తీర్చుకోవడం నా బాధ్యత

సింధనూరు, : 'మీ రుణం తీర్చుకోవడానికే నేను ఇక్కడికి వచ్చాను' అని కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరులో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సింధనూరులో తెలుగువారి యాజమాన్యంలో నడుస్తున్న శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థను కేంద్రం సైనిక్ స్కూలుగా మార్చింది. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్‌తో కలిసి ఈ స్కూలు ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు లోకేశ్ శనివారం ఉదయం సింధనూరు వచ్చారు. స్థానిక కమ్మవారి సంఘం తమ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఎన్టీ రామారావు కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించి అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. "మా నాన్నగారు చంద్రబాబును.. గత పాలకులు అక్రమ కేసులతో రాజమహేంద్రవరం జైల్లో పెట్టారు. అప్పట్లో మీరు మాకు అండగా నిలిచారు. సింధనూరు నుంచి రాయచూరు వరకూ.. గంగావతి, బళ్లారి ఇలా ప్రతిచోమీ రుణం తీర్చుకోవడం నా బాధ్యసింధనూరులో మంత్రి లోకేశ్ అభివృద్ధికి ఊతమిస్తాం: కేంద్ర మంత్రి కుమారస్వాకర్ణాటకలోని సింధనూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నమస్కరిస్తున్న మంత్రి లోకేశ్, కేంద్రమంత్రులు సంజయ్‌సేథ్, కుమారస్వావిసింధనూరు, న్యూస్‌టుడే: 'మీ రుణం తీర్చుకోవడానికే నేను ఇక్కడికి వచ్చాను' అని కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరులో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సింధనూరులో తెలుగువారి యాజమాన్యంలో నడుస్తున్న శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థను కేంద్రం సైనిక్ స్కూలుగా మార్చింది. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్‌తో కలిసి ఈ స్కూలు ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు లోకేశ్ శనివారం ఉదయం సింధనూరు వచ్చారు. స్థానిక కమ్మవారి సంఘం తమ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఎన్టీ రామారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. "మా నాన్నగారు చంద్రబాబును.. గత పాలకులు అక్రమ కేసులతో రాజమహేంద్రవరం జైల్లో పెట్టారు. అప్పట్లో మీరు మాకు అండగా నిలిచారు. సింధనూరు నుంచి రాయచూరు వరకూ.. గంగావతి, బళ్లారి ఇలా ప్రతిచోటా పెద్దఎత్తున బయటకొచ్చి నిరసనలు వ్యక్తం చేసి మా కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ రోజు ఆ రుణం తీర్చుకునే అవకాశంగానే ఈ కార్యక్రమాన్ని భావిస్తున్నా. మీ అందరి అండ వల్లే భారీ మెజారిటీతో గెలిచాం. దాని ఫలితమే నేడు నేను మీ ముందు నిలబడ్డాను. ఎన్నో ఏళ్ల కింద వలస వచ్చిన ఇక్కడి ప్రవాసాంధ్రులకు కర్ణాటక సొంత తల్లి లాంటిది" అన్నారు.సైనిక్‌స్కూలు ప్రారంభ శిలాఫలకం వద్ద మంత్రి లోకేశ్. చిత్రంలో కేంద్రమంత్రి కుమారస్వామి తదితరుల అభివృద్ధి విషయంలో తానెప్పుడూ రాష్ట్రప్రభుత్వంతో జతగా ఉంటానని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి అన్నారు. ఇక్కడి రైతులు ఆశిస్తున్న నవలి జలాశయం కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు. రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ మాట్లాడుతూ రక్షణశాఖలో దేశాన్ని మహత్తర స్థానంలో నిలపాలనేది ప్రధాని మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆలోచన అని, ఆ దిశలో వారు విజయవంతమైన ప్రయాణం చేస్తున్నారని ప్రశంసించారు. దేశ రక్షణలో సైనిక్ స్కూళ్ల పాత్ర చాలా గొప్పదన్నార వేదిక వద్ద నిర్వాహకులు లోకేశ్‌కు ప్రత్యేక ఆసనం వేశారు. పక్కన కేంద్రమంత్రి కుమారస్వామి మామూలు కుర్చీలో కూర్చున్నారు. ఇది చూసిన లోకేశ్ తనకూ మామూలు కుర్చీనే వేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రమంత్రి బోసురాజు, విశాఖపట్నం ఎంపీ భరత్, రాయచూరు, కొప్పళ ఎంపీలు కుమారనాయక్, రాజశేఖర హిట్నాళ్, ఎమ్మెల్యేలు బాదర్లి హంపనగౌడ,

ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి, మాజీ మంత్రి నాడగౌడ, సింధనూరు కమ్మ సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష పాల్గొన్నాంటా పెద్దఎత్తున బయటకొచ్చి నిరసనలు వ్యక్తం చేసి మా కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ రోజు ఆ రుణం తీర్చుకునే అవకాశంగానే ఈ కార్యక్రమాన్ని భావిస్తున్నా. మీ అందరి అండ వల్లే భారీ మెజారిటీతో గెలిచాం. దాని ఫలితమే నేడు నేను మీ ముందు నిలబడ్డాను. ఎన్నో ఏళ్ల కింద వలస వచ్చిన ఇక్కడి ప్రవాసాంధ్రులకు కర్ణాటక సొంత తల్లి లాంటిది" అన్నారుసైనిక్‌స్కూలు ప్రారంభ శిలాఫలకం వద్ద మంత్రి లోకేశ్. చిత్రంలో కేంద్రమంత్రి కుమారస్వామి తదితరులుఅభివృద్ధి విషయంలో తానెప్పుడూ రాష్ట్రప్రభుత్వంతో జతగా ఉంటానని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి అన్నారు. ఇక్కడి రైతులు ఆశిస్తున్న నవలి జలాశయం కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు. రక్షణశాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ మాట్లాడుతూ రక్షణశాఖలో దేశాన్ని మహత్తర స్థానంలో నిలపాలనేది ప్రధాని మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆలోచన అని, ఆ దిశలో వారు విజయవంతమైన ప్రయాణం చేస్తున్నారని ప్రశంసించారు. దేశ రక్షణలో సైనిక్ స్కూళ్ల పాత్ర చాలా గొప్పదన్నారు. వేదిక వద్ద నిర్వాహకులు లోకేశ్‌కు ప్రత్యేక ఆసనం వేశారు. పక్కన కేంద్రమంత్రి కుమారస్వామి మామూలు కుర్చీలో కూర్చున్నారు. ఇది చూసిన లోకేశ్ తనకూ మామూలు కుర్చీనే వేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రమంత్రి బోసురాజు, విశాఖపట్నం ఎంపీ భరత్, రాయచూరు, కొప్పళ ఎంపీలు కుమారనాయక్, రాజశేఖర హిట్నాళ్, ఎమ్మెల్యేలు బాదర్లి హంపనగౌడ, ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి, మాజీ మంత్రి నాడగౌడ, సింధనూరు కమ్మ సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి శ్రీహర్ష పాల్గొన్నారు.

## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ

మొదటి పేజి తరువాయి

గగనతలం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఈ పరిణామాల గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సమాచారం అందించారు. ఈ మేరకు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ పేర్కొన్నారు.ఏ-10 యుద్ధ విమానం కూలిన దృశ్యాలను ముం బైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ ఘటనలపై స్పందిస్తూ ఇలాంటి సంఘటనలు దౌత్య చర్చలపై ప్ర భావం చూపవని పేర్కొన్నారు. 'ఇది యు ద్ధం, మేం యుద్ధంలోనే ఉన్నాం' అని తెలిపారు. ఇరాన్‌తో జరుగుతున్న ఘర్షణల్లో అమెరికా గణనీయంగా షాక్‌లను ఎదుర్కొంటున్నప్పటికీ, అధికా రికంగా దౌత్య చర్చలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం అ య్యింది. అయితే వైమానిక దళ సైనికుడి కోసం నైరుతి ఇరాన్‌లోని పర్వత ప్రాంతంపై అమెరికా సైన్యం గాలిస్తోంది.ఇరాక్‌పై కూ ల్చివేయబడిన అమెరికా యుద్ధ విమానంలోని ఇద్దరు సభ్యుల సిబ్బందిలో ఒకరైన అమెరికా సైనికుడి కోసం, ఆ దేశంలోని నై రుతి ప్రావిన్సులైన కోహ్గిలుయే, బోయర్-అహ్మద్‌లోని పర్వత ప్రాంతంపై గాలిస్తున్నా యని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది.

## అప్పు తిరిగి చెల్లించండి

న్యూఢిల్లీ, : పాకిస్థాన్ తీసుకున్న అప్పును ఈ నెలాఖరు కల్లా తిరిగి చెల్లించాలని యూఏఈ కోరింది. పశ్చిమాసియా ఉ ద్రిక్తతల నేపథ్యంలో యూఏఈ ఆర్థిక ఇబ్బందులను తగ్గించుకునేందుకు ఈ అడుగు వేసి నట్లు సమాచారం. అప్పును చెల్లించేందుకు పాక్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది. ఏప్రిల్‌లో 3.5 బిలియన్ డాలర్ల రుణాన్ని చెల్లించాలని నిర్ణయించి షెడ్యూల్ చేసింది. ఏప్రిల్ 11న 450 మిలియన్ డాలర్లు, ఏప్రి ల్ 17న 2 బిలియన్ డాలర్లు, ఏప్రిల్ 23న 1 బిలియన్ డాలర్లను చెల్లించనున్నట్లు సమాచారం.కాగా 1.3 బిలియన్ డాలర్ల యూరో బాండ్‌ను కూడా చెల్లించాల్సి ఉంది. దీంతో యూఏఈకి పాక్ ఏప్రిల్ నెలలోనే 4.8 బిలియన్ డాలర్లను చెల్లించాల్సి ఉంటుంది. పాక్ వద్ద 16.4 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు మాత్రమే ఉన్నాయి. ఇందులో యూఏఈ, సౌదీ అరేబియా, చైనా నుంచి వచ్చిన డిపాజిట్లే ఎక్కువ. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌కు పాక్ మ ద్దతు ప్రకటించింది. దీంతో యూఏఈ తీవ్ర అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తె లుస్తుంది. ఈ రుణాన్ని చెల్లిస్తే పాక్‌కు ఆర్థిక సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## త్వరలో నంది అవార్డుల ప్రదానోత్సవం

మొదటి పేజి తరువాయి

తెలిపారు. శనివారం గుంటూరుకు వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకొచ్చే వారికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రం సహజ సిద్ధమైన లొకేషన్లకు నిలయమని, ఇక్కడ అన్ని రకాల షూటింగ్‌లు జరుగుతున్నాయని, సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులను వేగంగా జారీ చేస్తున్నామని చెప్పారు. షూటింగ్‌లకే పరిమితం కాకుండా నిర్మాతలు, దర్శకులు, కీలక యాక్టర్లు స్టూడియోల నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. తిరుపతి, వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో స్టూడియోల నిర్మాణానికి అవసరమైన భూములను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ల నిర్మాణానికి ముందుకొచ్చే వారికి ప్రభుత్వం నుంచి పూర్తి తోడ్పాటు ఉంటుందన్నారు. సినీ పరిశ్రమను ఆదుకునే క్రమంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే సానుకూల నిర్ణయాలు తీసుకుందని, భారీ బడ్జెట్ చిత్రాలకు టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం కల్పిస్తూ సహకరిస్తున్నామని తెలిపారు. చిన్న చిత్రాలకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని హామీ ఇచ్చారు. పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.


## పి.ఎస్ జంక్షన్లో ముమ్మరంగా వాహన తనిఖీలు

ఎస్.ఐ - యు.మహేష్



ప్రజాస్వామ్యం /బొండపల్లి,(గజపతినగరం) :

మండలంలోని బొండపల్లి పోలీస్ స్టేషన్ కూడలి వద్ద శనివారం నాడు ఎస్.యు మహేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.వాహన తనిఖీలలో భాగంగా మైనర్లు నడుపుతున్న వాహనాలను, అదేవిధంగా ఇన్సూరెన్సు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఎస్.ఐ యు .మహేష్ విలేకరులకు తెలియజేశారు . వాహనాలు నడుపుతున్న మైనర్ లైన పిల్లల తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని ఎస్.ఐ యు మహేష్ అన్నారు.అదేవిదంగా ఇన్సూరెన్స్ లేని వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ,,ఫేక్ ఇన్సూరెన్స్ చేసే వారిని నమ్మి మోసపోవద్దని ఎస్.ఐ యు.మహేష్ వాహనదారులకు కౌన్సిలింగ్ చేశారు. ఫేక్ ఇన్సూరెన్స్ ఉన్న వాహనాలను పట్టుకున్నట్లయితే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని వాహనదారులకు ఎస్ ఐ యు మహేష్ అవగాహన కల్పించారు. వాహనదారుల అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అస్సాంలో మైనార్టీల ఓట్లే కీలకం

మొదటి పేజి తరువాయి

అభ్యర్థులను బరిలోకి దింపింది. అస్సాం గణ పరిషత్ (ఏజెపి) 46 శాతం మందిని బరిలోకి దింపింది. తణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) 32 శాతం, కాంగ్రెస్ 18 శాతం ముస్లిం అభ్యర్థులను బరిలోకి దింపాయి. కూటముల విషయానికొస్తే, కాంగ్రెస్ నేతత్వంలోని అస్సాం మహాజోత్ (ఏఎస్ఎం) 128 మంది అభ్యర్థులను బరిలోకి దింపగా.. ఇందులో 22 మంది ముస్లింలు (17 శాతం) ఉన్నారు. మరోవైపు నార్త్‌ఈస్ట్ డెమోక్రటిక్ అలయన్స్ కూటమి 127 మంది అభ్యర్థులను బరిలోకి దింపితే.. ఇందులో కేవలం 13 మంది మాత్రమే ముస్లింలు (10 శాతం) ఉండడం గమనార్హం. అయితే జనాభాపరంగా దిగువ అస్సాంతో పాటు బరాక్ వ్యాలీలోని కొన్ని నియోజకవర్గాలలో ముస్లిం అభ్యర్థుల ప్రాతినిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది. గౌరీపూర్, జలేశ్వర్, చమారియా, చెంగా నియోజకవర్గాల్లో మాత్రమే ముస్లిం అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మరోవైపు, రాష్ట్రంలోని 126 నియోజకవర్గాల్లో 83 నియోజకవర్గాల్లో ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా పోటీలో లేరు. ఈ నియోజకవర్గాలు ప్రధానంగా ఉత్తర అస్సాం, బోడోలాండ్ ప్రాదేశిక ప్రాంతంలో ఉన్నాయి. దిబ్రూగఢ్‌లోని టిన్సుకియా నుంచి తముల్‌పూర్‌లోని కోక్రాఝర్ వరకు ముస్లిం అభ్యర్థులు లేకపోవడంతో ఇక్కడ అధికంగా ఉన్న ముస్లిం ఓట్లు ఎవరికి పడనున్నాయనేది ఆసక్తిగా మారింది. జనాభా పరంగా ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్నప్పటికీ పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ముస్లింలు తక్కువగా ఉండడం.. అదే సమయంలో స్వతంత్రంగా బరిలోకి దిగుతున్న 257 మంది అభ్యర్థుల్లో 88 మంది (34 శాతం) ముస్లిం అభ్యర్థులు ఉండడం ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారనుంది. వీరివల్ల ఓట్ల విషయంలో చీలిక వచ్చే అవకాశముంది. అస్సాం జనాభాలో మూడింట ఒక వంతు ముస్లింలు ఉన్నప్పటికీ, అధికార పార్టీ అభ్యర్థుల జాబితాలో వారి ప్రాతినిధ్యం మాత్రం తక్కువగానే కనిపిస్తుంది. దీంతో ఏప్రిల్ 9న జరగనున్న ఓటింగ్‌లో ముస్లింలు ఎవరికి ఓటు వేస్తారనేది ఆసక్తిగా మారింది. మొత్తంగా చూసుకుంటే అస్సాంలో అభ్యర్థుల భవితవ్యం ముస్లిం ఓటర్లపైనే ఆధారపడి ఉంది.

# ఎల్డీఎఫ్ పతనానికి కౌంట్ డౌన్

మొదటి పేజి తరువాయి

అభివృద్ధిని విస్మరించాయని ఆరోపించారు. కనీస మౌలిక సదుపాయా లు కల్పించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారుకేరళ ప్రజ లు ఓ నిర్ణయానికి వచ్చారని, ఎన్డీయేను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేకపోయినా, ప్రగతికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తు చేశా రు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఎక్కడా రాజీ పడలేదని, వివక్షకు తావులేదని అన్నారు. యూపీఏ ప్రభుత్వం వెచ్చించిన నిధుల కంటే ఐదురెట్లు ఎక్కువ నిధులను ఎన్డీయే ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం వెచ్చిందన్నారుకేరళ, కశ్మీర్ ఫైల్స్, ధురందర్ కథ అబద్ధమని ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌లు అబద్ధాలు చెప్పడంలో ఆరితేరిపో యాయరన్నారు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ), యూనిఫాం సివి ల్ కోడ్ (యూసీసీ) సవరణలపై భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ము నంబంలో 404 ఎకరాల భూమి తమదేనంటూ వక్ఫ్ బోర్డు వాదనలతో 600 క్రైస్త వ కుటుంబాలు నిరాశ్రయులయ్యే పరిస్థితి వచ్చిందన్నారు.క్రైస్తవులు అత్యధికంగా ఉండే ఏడు రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉందని అక్కడ అభివృద్ధి చూపించామన్నారు. కేరళలో ఎన్డీయే ప్రభుత్వం వస్తే ఇక్కడి అభివృద్ధి కూడా నూతన శిఖరాలకు తాకుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభు త్వం యువతకు ఉపాధి మార్గాలను తెరిచే శబరిమల రైల్వే ప్రాజెక్టును మూలనపడవేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు వల్ల స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని, యువతకు ఉపాధి మార్గాలు లభిస్తాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులను తొలగిస్తామని ప్రధా ని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

# ఒడిస్సా నుండి విశాఖకు గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్**

**ఒడిస్సాలో కొనుగోలు చేసి విశాఖపట్నం తరలిస్తుండగా ఎల్.కోట పోలీసులకు పట్టుబడిన ముగ్గురు నిందితులు**

**గంజాయి అక్రమ రవాణ లింకులను చేధించామని, త్వరలోనే మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేస్తామన్న జిల్లా ఎస్పీ**

(ప్రజాస్వామ్యం)విజయనగరం జిల్లా ఎల్.కోట పోలీసులకి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఒడిస్సా నుండి విశాఖపట్నం కారులో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 25 ప్యాకెట్లలోగల 55 కిలోల గంజాయిని, ఒక కారు, మూడు సెల్ ఫోన్లు మరియు ఒక స్కూటీని స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 4న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ గారు వివరాలను వెల్లడించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - ఎల్.కోట పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఏప్రిల్ 4న ఎల్.కోట మండలం, రంగరాయపురం జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి, ఒడిస్సా నుండి విశాఖపట్నంకు కారులో గంజాయిని తరలిస్తున్న (ఎ-1) అల్లూరి సీతారామరాజు జిల్లా, అరుకు మండలం, బోసుబెడ్డ గ్రామానికి




చెందిన సోనై రాజబాబు (34సం.లు) అనే వ్యక్తిని, పోలీసులకు చిక్కకుండా కారుకు పైలట్ గా స్కూటీ పై వెళ్ళుతున్న (ఎ-2) ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా, పాడువ మండలం, హట్టగూడ గ్రామానికి చెందిన నంజయ్ హంతల్ (46 నం.లు), (ఎ-3) ఒడిస్సా రాష్ట్రం, పూరి జిల్లా, తలజంగా, మధుబనబాలియ గ్రామానికి చెందిన సంజీబ్ కుమార్ మహంతి (40సం.లు)లను అదుపులోకి తీసుకొని, వారి వద్దనుండి 25 ప్యాకెట్లలోగల రూ.10 లక్షల విలువ గల 55 కిలోల గంజాయి, ఎపి 31 ఎఎస్ 7207 నంబరుగల కారు, ఎపి 39 బిడబ్ల్యు 2903 నంబరుగల స్కూటీ మరియు మూడు సెల్ ఫోన్లను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో పట్టుబడిన ముగ్గురు నిందితులు గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలో కొనుగోలు చేసి విశాఖపట్నం తరలిస్తున్నట్టుగా గుర్తించామన్నారు. వీరిలో (ఎ-1) రాజబాబుపై పెందుర్తి, గాజువాక, అరుకు పోలీసు స్టేషన్లలో గంజాయి కేసులు ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులను రిమాండుకి తరలిస్తున్నామని, వీరిపై ఫైనాన్సియల్ ఇన్విస్టిగేషను, పిట్ ఎన్.డి.పి.ఎస్. చట్టం ప్రకారం దర్యాప్తు చేస్తామని, పి.డి.చట్టంను కూడా ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసామని, గంజాయి అక్రమ రవాణకు కారకులైన, బాధ్యులైన ఒడిస్సాకు చెందిన పింకూ, దాదా అనే మరో ఇద్దరు నిందితులుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారుజిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసుశాఖ, ఈగల్ టీమ్స్, ఈగల్ టాస్క్ ఫోర్సు కూడా పని చేస్తున్నాయన్నారు.




గంజాయి నియంత్రణకు ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని, గంజాయి రవాణ, వినియోగం, విక్రయం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972 లేదా డయల్ 112/100కు సమాచారం అందించాలన్నారు. జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గంజాయి గురించిన సమాచారం ఇవ్వడం లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే, వారి కుటుంబాలను కూడా గంజాయి నాశనం చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. కావున, ప్రజలు తమకు తెలిసిన సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు, గంజాయిని సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని, ఈగల్ టాస్క్ ఫోర్సు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారుపోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్.కోట రూరల్ సర్కిల్ సిఐ ఎల్.అప్పల నాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎల్.కోట ఎస్ఐ సి.హెచ్.నవీన్ పడాల్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహనకు 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్'

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యంపార్వతీపురం, ఏప్రిల్ 04 : జిల్లాలోని విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని, అవగాహనను పెంచే లక్ష్యంతో 'సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ - 2026' ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వ ర్యంలో సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్ - 2026 పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతంపేట ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ విద్యార్థులలో నూతన ఆవిష్కరణల పట్ల జిజ్ఞాసను దోహదపడతాయని తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర విజ్ఞాన యాత్ర ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఏప్రిల్ 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు సాగుతుందన్నారు.? విద్యార్థులకు ప్రయో గాత్మక అభ్యాస అనుభవాన్ని అందించడం, ?అధునాతన పరికరాలు అలాగే సైన్స్ యొక్క వాస్తవ ప్రపంచ అనువర్తనాలను వివ రించడంతో పాటు విద్యార్థులలో జట్టుకృషి మరియు సమష్టి తత్వా న్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొని శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పి.మురళీ ధర్, జిల్లా విద్యాశాఖా ధికారి పి. బ్రహ్మాజీరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయశాంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి జిల్లా పర్యటన

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 4 : రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి వర్యులు శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి ఈ నెల 5వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో పాటు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు పేర్కొ న్నారు. ఏప్రిల్ 5వ తేదీ ఉదయం 10:30 గంటలకు మంత్రిపార్వతీపురంకు చేరుకుంటారని అన్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 02:00 గంటలకు పార్వతీపురం నుండి భోగాపురంకు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## భావితరాల ఆశాకిరణం అమరావతి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ఆమోదం పొందడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. రాష్ట్ర శాసన సభలో ఆమోదం పొంది అనంతరం ఢిల్లీ ఉబయసభల్లో ఆమోదం పొందడానికి దేశంలో ఉండే 11 రాజకీయ పార్టీలు సహకరించడం తెలుగు వారి గొప్పతనమని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు పార్లమెంట్ లో సహకరించిన 11 రాజకీయ పార్టీల ప్రముఖులకు గంటా నూకరాజు కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్ర ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన శుభ పరిణామమని అన్నారు.

## భీమిలి కేజీబీవీ లో స్వచ్ఛ సర్వేక్షణ్ పై అవగాహన కార్యక్రమం




భీమునిపట్నం ప్రజాస్వామ్యం జివియంసి విశాఖ సిటీ కమిషనర్ ఆదేశాల మేరకు భీమిలి జోనల్ కమిషనర్ వీ.విజయ్ కుమార్ ఆధ్వర్యం లో గొల్లలపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థినులకు స్వచ్ సర్వేక్షణ్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ చెత్తను 4 రకాలుగా వేరు చేసి, పారిశుధ్య కార్మికులకు అందించాలని మన చెత్త మన బాధ్యత అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను వేరు చేసి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్వైజర్ దీ. మహా లక్ష్మీ నాయుడు , మేస్త్రి రేగాని రవి, వార్డు పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు, విద్యాలయం యాజమాన్యం పాల్గొన్నారు..

## టీటీడీ చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ను వెంటనే తొలగించాలి

**మాజీ ఎమ్మెల్యే - "బొత్స" డిమాండ్**






ప్రజాస్వామ్యం / గజపతినగరం :టీటీడీ చైర్మన్ గా బి.ఆర్. నాయుడును కూటమి ప్రభుత్వం వెంటనే తొలగించాలని వైకాపా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య డిమాండ్ చేశారు. పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో శనివారం నాడు గజపతినగరం నియోజక వర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గజపతినగరంలో ర్యాలీ నిర్వహించి, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పట్టణంలోని నాలుగు రోడ్లు కూడలి నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ సిమెంట్ రోడ్, బజారు వీధుల మీదుగా శ్రీ సీతారామ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సాగింది. పార్టీ శ్రేణులు బి.ఆం నాయుడును తొలగించాలి....., తిరుమల పవిత్రతను కాపాడాలి......అనే నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు . ర్యాలీ అనంతరం మాజీ ఎమ్మెల్యే బొత్స ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బి.ఆర్ నాయుడును తొలగించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంచి జ్ఞానోదయాన్ని కలిగించాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా బొత్స అప్పల నరసయ్య విలేకరులతో మాట్లాడుతూ, తిరుమల పవిత్రతను అపవిత్రం చేస్తున్న చైర్మన్ బి.ఆర్ నాయుడు ను ప్రభుత్వము ఎందుకు టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించలేదని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను కాపాడటంలోబి.ఆర్ నాయుడు విఫలమయ్యాడని అందువల్లనే రాష్ట్రంలో అనేకమైన విషాదకర సంఘటనలు జరుగుతున్నాయని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో తొక్కిసలాటలు , భక్తులు ప్రాణాలు కోల్పోవడం లాంటి విచారకరమైన సంఘటనలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే బొత్స అన్నారు. తిరుమలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుచున్న బి.ఆర్ నాయుడును టిటిడి చైర్మన్ గా ప్రభుత్వం కొనసాగించడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని బొత్స ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ,జడ్పిటిసిలు గార తౌడు, వర్రీ నరసింహమూర్తి, రౌతు రాజేశ్వరి, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఎంపీపీలు చల్లా చల్లమనాయుడు, గేదెల సింహాద్రి నాయుడు, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, వైస్ ఎంపీపీ కర్రీ శ్రీదేవి, కృష్ణార్జున, బొద్దల చిన్నమనాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, కే. పైడిపు నాయుడు, పల్లి సంజీవరావు, కర్రీ రామునాయుడు, కర్రీ నానాజీ, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 4 : నేడు భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల వివరాలను ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 5వ ఉదయం 09:00 గంటలకు, పార్వతీపురం మెయిన్ రోడ్డులోని సౌందర్య థియేటర్ జంక్షన్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు షెడ్యూల్డ్ కులాల నాయకులచే పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 10:00 గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ హాల్ నందు జయంతి ఉత్సవాలు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ వేడుకలకు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## సాగర్ నగర్ డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం సాగర్ నగర్ వద్ద సముద్రంలోకి పారుతున్న మురుగు నీటి సమస్యకు అడ్డుకట్ట వేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం సాగర్ నగర్ డ్రైనేజీని సందర్శించిన ఆయన శుద్ధి చేసిన తర్వాతే మురుగునీటిని వదిలిపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి.) చాలా కాలం క్రితం నిర్మించారు. నివాసాలు బాగా పెరిగిపోవడంతో ప్రస్తుతం దాని సామర్థ్యం సరిపోక మురుగునీరు నేరుగా సముద్రంలో కలిసిపోతోంది. ఎస్.టి.పి. సామర్థ్యాన్ని పెంచాలని గంటా ఇప్పటికే అధికారులకు చెప్పడంతో రూ. 3.5 కోట్లతో ప్రతిపాదన సిద్ధం చేశారు. ఈ నిధులతో జోడుగుళ్లపాలెం పంప్ హౌస్ వరకు పైప్ లైన్ కెపాసిటీ పెంచి అప్పుఘర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు మురుగునీరు మళ్లిస్తారు. మూడు, నాలుగు నెలల్లో పరిష్కారమయ్యేలా పనులు వేగవంతం చేయాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ ఇంజనీర్లు సుధాకర్, శాంతిరాజు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల అప్పారావు, మొల్లి లక్ష్మణరావు, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్య సేవలు

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 4 : మన్యం జిల్లా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో జరిగిన జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో జరిగిన మార్పులు మరియు నూతన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ?గత కొద్ది కాలంగా ఆసుపత్రిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రస్తుతం ఆసుపత్రి ఆవరణ మొత్తం ఎంతో పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా మార్చబడిందని తెలిపారు. సీఎస్సార్ నిధుల ద్వారా కంటి ఆపరేషన్లకు సంబంధించిన అత్యాధునిక పరికరాలు, బ్లడ్ బ్యాంకుకు అవసరమైన కొత్త యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో కొత్తగా హెర్బల్ గార్డెన్‌ను అభివృద్ధి చేశారని, రోగుల సహాయకుల కోసం ప్రత్యేకంగా కూర్చునే వసతి, స్వచ్ఛమైన తాగునీరు మరియు రన్నింగ్ వాటర్ సౌకర్యంతో కూడిన శుభ్రమైన టాయిలెట్లను అందుబాటులోకి తెచ్చారని గుర్తుచేశారు. ఆసుపత్రిలో ?సామర్థ్యం కంటే ఎక్కువగా, దాదాపు 180% ఆక్యుపెన్సీతో ఆసుపత్రి నడుస్తున్నప్పటికీ, వైద్యులు మరియు సిబ్బంది ఎంతో సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. వివిధ ఆరోగ్య సూచీలలో ఈ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హమని అన్నారు. ?రాష్ట్రంలోనే మొదటిసారిగా ఆసుపత్రి ఆవరణలో ఆరోగ్య కళా వేదిక ను ప్రారంభించుకుంటున్నట్లు చెప్పారు. ఈ వేదిక ద్వారా ?కళా రూపాలు, వీడియోలు మరియు చిత్రాల ద్వారా రోగులకు, వారి బంధువులకు ఆరోగ్యం పట్ల అవగాహన




కల్పిస్తారని తెలిపారు. ?ఆసుపత్రి వాతావరణంలో ఒత్తిడికి గురయ్యే వారికి ఈ వేదిక మానసిక ఉల్లాసాన్ని మరియు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ?ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ఉచితంగా వైద్యం, మందులు అందిస్తున్నందున, మన్యం జిల్లా ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో అందించిన వైద్య సేవల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా నంబర్ వన్ కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు జిల్లా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించిన ఆయన వైద్యులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేసారు. అనంతరం ఆవరణలో ఔషద మొక్కల పెంపకం, రక్త నిధి, రక్తనిధికి అవసరమైన పరికరాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, మెంబర్ మరియు కన్వీనర్ డా. వై.నాగ శివ జ్యోతి, డీసీహెచ్ఎస్ డా. జి.నాగభూషణరావు, సభ్యులు డా. ఎస్.భాస్కరరావు, డా.కె.పార్వతి,డా. ఎన్.భారతి, మునిసిపల్ కమిషనర్ డి.పావని, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన సాగుతున్న మున్సిపల్ పనులు




శేరిలింగంపల్లి, ప్రజాస్వామ్యం ఏప్రిల్ 04 : - శేరిలింగంపల్లి నియోజ కవర్గం లో కొన్ని ఏరియాలో కాంగ్రెస్ నాయకులు పనులు మొదలుపెటి, శంకుస్థాపనలు చేసి పనులు మొదలు పెట్టి, తవ్వి వదిలేసి వెళ్లిపోయారు! నువ్వు పార్టీలు మారినవ్ గాంధీ, మా బస్తీల పరిస్థితి ఎప్పుడు మారేది? శేరిలిం గంపల్లిలో నత్త నడకన సాగుతున్న మునిసిపల్ పనులపై వినూత్న నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు, అధికారం రాకముందు ఒక మాట వచ్చాక ఒక మాట,అభివృద్ధి కోసం అని చేపి పార్టీలు మారడం, మరి ఎక్కడ ఉంది మీరు చేసిన అభివృద్ధి అని ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజలు.

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన అందించాలి

**ప్రతి విద్యార్థి తెలుగు,ఇంగ్లీష్,హిందీ ధారాలంగా చదవ గలగాలి**
**ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల పునాది పటిష్టం కావాలి**
**జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి**




ప్రజాస్వామ్యం/ పార్వతీపురం,ఏప్రిల్ 04 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యాబోధన అందించాలని డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ ధారాలంగా చదవడంతో పాటు గణితంలో కూడా పట్టు సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందుకోసం ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు పటిష్టమైన పునాది వేయడమే లక్ష్యంగా పనిచేయాలని హితవు పలికారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఐటీడీఏ అధికారులతో విద్య, వైద్యం, మౌలిక వసతులు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల చదువుపై స్పష్టమైన అంచనా కోసం మౌఖిక పరీక్షలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం సంబంధిత గ్రామం లేదా పంచాయతీ పరిధిలో చదువుకున్న విద్యావంతులను బాహ్య పరీక్షకులుగా నియమించాలన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు మరియు ఇంగ్లీష్ అక్షరాలను, పదాలను స్పష్టంగా గుర్తించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని హితవు పలికారు. ఇందుకోసం జూన్ నెల నుండి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పు అంగన్‌వాడీల నుండే ప్రారంభం కావాలని, ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ప్రతి తరగతిలోనూ విద్యార్థులు ఆయా స్థాయికి తగిన అభ్యసన సామర్థ్యాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించని పాఠశాలల ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని, అవసరమైతే ఉన్నత స్థాయి అధికారుల ద్వారా పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరం ముగిసేలోగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో స్పష్టమైన మార్పు రావాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి మన విద్యార్థే అని గుర్తెరిగి విద్యార్థుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. గురుకులాల పాఠశాలల తనిఖీ నివేదికలు, ఏపీఓల రివ్యూలు సక్రమంగా ఉండాలని, తనిఖీ చేసే అధికారం ఉన్నవారు ఖచ్చితంగా విజిట్ చేయాలని ఆదేశించారు. 4వ తరగతి నుండి విద్యార్థులందరికీ తెలుగు, ఇంగ్లీష్ వార్తా పత్రికలు చదవడం రావాలన్నారు. 1 నుండి 10వ తరగతి విద్యార్థులందరికీ వార్తా పత్రికలు లేదా కథల పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని తెలిపారు. అలాగే హిందీలో ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలను పూర్తి చేయాలని సూచించారు. గణితంలో కూడా నైపుణ్యం సాధించాలని, ప్రతీ విద్యార్థి కూడికలు, తీసివేతలు వంటి ప్రాథమిక అంశాలు నోటితోనే చెప్పగలిగేలా ఉండాలని అన్నారు. 100 లోపు ఏ రెండు అంకెలు ఇచ్చినా విద్యార్థులు వెంటనే లెక్కించి చెప్పేలా ఉండాలని, దీని కోసం 'స్పీడ్ మ్యాథ్స్' యాప్స్ లేదా వెబ్‌సైట్‌లను ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులు చదవడంతో పాటు మానసిక వికాసం కోసం పద్యాలు, పాటలు పాడటం వంటివి కూడా నేర్చుకోవాలని పేర్కొన్నారు. 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు ఇతర వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడం కాకుండా, ఖాన్ అకాడమీ వంటి ఆన్‌లైన్ వనరులు మరియు యూట్యూబ్ వీడియోల ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనికేషన్ స్కిల్స్ (నైపుణ్యాలు) పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఆహారం, యూనిఫాం, ఇతర విభాగాల పనితీరును క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా తయారు చేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి ఏ పనైనా సులభంగా చేయగలరని పేర్కొన్నారు.పదవ తరగతి పూర్తయిన విద్యార్థులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే చేరేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ కళాశాలలకు వెళ్లరాదని సూచించారు. విద్యా సంస్థల్లో నెలకు ఒకసారి ఏదైనా ఒక అంశంపై 'మన్ కీ బాత్' వంటి కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కేంద్రాలుగా మార్చాలని, కిచెన్ వేస్ట్ నుండి ఎరువుల తయారీ, మొక్కల పెంపకం (నర్సరీ), బొకేల తయారీ వంటి వాటి ద్వారా ఆదాయం పొందేలా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నాణ్యమైన స్టిచ్చింగ్ ఉండేలా మాస్టర్ ట్రైనర్ల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఏఎన్ఎం, సైన్స్ టీచర్లు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఐటీడీఏ పరిధిలో బాల్య వివాహాలు జరగరాదని, వివాహల సమాచారం పీఓలకు ముందుగా అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అంబులెన్సు వెళ్ళని ప్రాంతాలు ఉండరాదని అన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులు మొగ్గు చూపేలా,యాంత్రీకరణ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో సుఖః ప్రసవాలు జరగాలని, గర్భం దాల్చిన నాటి నుంచి సుఖః ప్రసవం అయ్యేవరకు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయాల్సిన ఎక్సర్ సైజులపై అవగాహన కల్పించాలని అన్నారు. కొత్తగా నిర్మించిన భవనాలన్నీ ముస్తాబు కావాలని, అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. పీజీఆర్ఎస్ వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని, ముస్తాబు గ్రామాలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి అన్ని పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీఓ పి.మురళీధర్, ఉపసంచాలకులు ఎ. విజయ శాంతి, జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, ఇతర ఐటీడీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ వసూళ్లలో
# లక్ష్యాలు చేరుకోవాలి

**--- రెవెన్యూ వసూళ్ల లక్ష్యాల సాధనపై జిల్లా కలెక్టర్ సమీక్ష**
**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**





ప్రజాస్వామ్యం – విజయనగరం: రెవిన్యూ వసూళ్లలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను అదేశించారు. జిల్లాలో వివిధ శాఖల రెవెన్యూ వసూళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి శనివారం కలెక్టర్ ఛాంబర్లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, గనులు మరియు భూగర్భ శాఖ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ, అటవీ శాఖలు శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన వసూళ్లు, పురోగతి శాతం, లోటుపాట్లపై సమగ్రంగా చర్చించారు రెవిన్యూ వసూళ్లలో లక్ష్యం చేరుకోని శాఖలు వసూళ్లు పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ లోటు ఉన్న శాఖలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి మిగిలిన నెలల్లో లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి జిల్లా లో కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలు, సంస్థల కార్యాలయాలు జిల్లా లోనే రిజిస్ట్రేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారరిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించి అన్ రిజిస్టర్ కార్యకలాపాలు నిరోధించాలని, అనధికార లే అవుట్ లకు నోటీసులు జారీ చేయాలన్నారు. కొత్తవలస, తెర్లం రిజిస్టర్ కార్యాలయంలలో రిజిస్ట్రేషన్ లు తగ్గటం పై విచారణ చేయాలన్నారు. అన్ని శాఖ లు రెవిన్యూ వసూళ్ల లో రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారుఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా వెంకట్ ముదిరాజ్ ఎన్నిక




హైదరాబాద్, ప్రజాస్వామ్యం ఏప్రిల్ 04: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (330 /2016) ఆధ్వర్యంలో రాణిగంజ్ డిపో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగావెంకట్ ముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .డిపోలోని బీసీ ఉద్యోగులను పలకరించి ప్రతి సన్మానించి నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ "ఏ సమస్య ఉన్నా నేనున్నాను" అంటూ భరోసా ఇచ్చారు. అనంతరం డిపో మేనేజర్‌ను కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.బీసీ ఉద్యోగులు శాలువాతో సత్కరించి సంతోషంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న దేవల్ల సమ్మయ్య, సి.హెచ్. సంపత్ ముదిరాజు, కిషన్, సాజిద్, దుర్గేష్, జి. కుమార్ తదితర రాష్ట్ర నాయకులు డిపో అసోసియేషన్ సెక్రెటరీ జి. చంద్రమౌళి, అధ్యక్షులు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, అడ్వైజర్ రామ్ చందర్, చైర్మన్ మల్లయ్య తదితరులు హాజరయ్యారు.

## రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి

**ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు - సాయికుమార్ ,రేవంత్**





ప్రజాస్వామ్యం / గజపతినగరం : రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అని సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి కుమార్, రేవంత్ పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు మండలంలోని వెంకటాపురం గ్రామంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా సాయికుమార్ రేవంత్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అనేది ప్రతి ఒక్కరి కనీస సామాజిక బాధ్యత అని సాయికుమార్, రేవంత్ అన్నారు.ఫౌండేషన్ సభ్యుడు ఇడిదల ఆషిక్ తల్లి పార్వతి జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహించడం జరిగింది అని ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, రేవంత్ విలేకరులకు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 15 మంది రక్తదానం చేయడం జరిగిందని వారు తెలియజేశారు. విజయనగరం కి చెందిన యన్ వి యన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల నుంచి రక్త పూతలను సేకరించారు.అనంతరం యన్ వి యన్ బ్లడ్ బ్యాంక్ యాజమాన్యం ఇడిదల పార్వతి జ్ఞాపికను కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఇడిదల అప్పారావు, ఇడిదల నరేంద్ర,లక్ష్మణ్ ,గంట్యాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఎంపీ కలిశెట్టి దంపతులు

**ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**



(ప్రజాస్వామ్యం) శ్రీకాకుళం మండలం,శ్రీరామనవమి వారోత్సవాలను పురస్కరించుకొని విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగ్రామం రణస్థలం మండలం,ఎ. చీ. పురం గ్రామం లో శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎంపీ గారి దంపతులిద్దరూ పీటలపై కూర్చొని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వర్తించినారు. అనంతరం ఎంపీ గారు దంపతులిద్దరూ సీతారాముల కల్యాణాన్ని చూడటానికి వచ్చిన ప్రజలకు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నడికుదుటి ఈశ్వరరావు గారు, శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ చౌదరి అవినాష్ గారు,రణస్థలం మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు లంక శ్యామ్ గారు, లావేరు మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ గారు, టిడిపీ సీనియర్ నాయకులు నాయకులు డీజీఎం ఆనందరావు, పిషిణి జగన్నాథంనాయుడు, పిన్నింటి మధు బాబు,లంక నారాయణరావు, గాలి వెంకటరెడ్డి, వడ్డేపల్లి శ్రీను కొత్తకోట అమ్మినాయుడు, పైడి ముఖలింగం,గూరు జగదీష్,ఆరేళ్ల కృష్ణ,కొత్తపిల్లి శ్రీను,కొన్ని హేమసుందర్,లంకలపల్లి జగ్గన్నదొర,మైలపల్లి పోలీస్, దుమ్ము అశోక్,కోటిరెడ్డి,అనకాపల్లి శ్రీరామ్, లక్ష్మణ రావు బాసిన, ఎంపీటీసీ రాముడు, అమర్ లక్ష్మణ, మాతాలు తదితర నాయకులు,కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పవిత్రమైన శ్రీ సీతారాముల కల్యాణో త్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ఎంపీ మాట్లా డుతూ............ ఈ పవిత్ర సందర్భంలో మనం అందరం కలిసి శ్రీ సీతారాముల కల్యాణోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనంద దాయకం, ఆధ్యాత్మిక పరమైన అనుభూతిని కలిగిస్తోందని శ్రీరాముడు ధర్మానికి ప్రతీక, సీతాదేవి పవిత్రతకు, సహనానికి ప్రతిరూపమఈ కల్యాణోత్సవం మనకు కేవలం ఒక పండుగ మాత్రమే కాదు --- ఇది మన భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, పరస్పర గౌరవం మరియు నమ్మకానికి ప్రతీక అని తెలియజేస్తూ, ముఖ్యంగా శ్రీరాముడు తన జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా ధర్మాన్ని విడువలేదని, అదే విధంగా సీతాదేవి తన ఆత్మస్థైర్యం, నిబద్ధతతో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచిందమన సమాజంలో ఈ దివ్య దంపతుల విలువలను ఆచరణలో పెట్టడం చాలా అవసరమని,కుటుంబ బంధాలు బలపడాలంటే పరస్పర విశ్వాసం, గౌరవం ఉండాలి అనే సందేశాన్ని ఈ కల్యాణోత్సవం మనకు అందిస్తుందని తెలుపుతూఈ సందర్భంగా, మన రాష్ట్రం, దేశం శాంతి, సమృద్ధితో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండాలని నేను కోరుకుంటూ, ప్రజలు అందరికీ శ్రీ సీతారాముల ఆశీస్సులు లభించాలని మనస్ఫూర్తిగా శ్రీ సీతారాముల వారిని వేడుకున్నట్లు తెలిపారు

## సీతం కళాశాలలో ఉచిత
# పాలిసెట్ కోచింగ్ తరగతుల ఘన ప్రారంభం




(ప్రజాస్వా మ్యం) విజయనగరంలోని సీతం కళాశాలలో ఉచిత పాలిసెట్ కోచింగ్ తరగతులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇది ఒక విలువైన అవకాశమని కళాశాల అధికారులు పేర్కొన్నారకార్యక్రమాన్ని ప్రారంభిస్తూ డైరెక్టర్ డా. ఎం. శశిభూషణ్ రావు మాట్లాడుతూ, పాలిసెట్ పరీక్షలో విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించేందుకు అవసరమైన సమగ్ర శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కోచింగ్ తరగతులు ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు సీతం క్యాంపస్‌లో నిర్వహించబడతాయని వివరించారుఈ శిక్షణలో అనుభవజ్ఞులైన గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాల అధ్యాపకులు ప్రత్యక్ష బోధన అందిస్తారు. విద్యార్థులకు అవసరమైన సమగ్ర స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, వారి ప్రగతిని అంచనా వేయడానికి ప్రతిరోజూ ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించబడతాయి. నిరంతర సాధన ద్వారా విద్యార్థుల విషయ పరిజ్ఞానం మరియు పరీక్షా సిద్ధతను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించబడుతుందని నిర్వాహకులు తెలిపారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి, డీన్ డా. వై. నరేంద్ర కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా. సాయిరామ్ పట్నాయక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య అందించడంలో సంస్థ నిబద్ధతను వారు పునరుద్ఘాటించారుబయటి ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం బాలురు మరియు బాలికలకు వేర్వేరు హాస్టల్ సౌకర్యాలు కల్పించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింఈ కార్యక్రమంలో ప్రవేశ బృంద సభ్యులు శ్రీ ఎన్. సతీష్ కుమార్, శ్రీ వై. ప్రవీణ్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారుమరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులు పాలిసెట్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవసరమైన ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం అందించడమే ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారఉచిత కోచింగ్‌లో చేరదలచిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి సూచించారు.

## మత్స్యకార మహిళలకు దివీస్ చేయూత



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం చేపలవేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మంగమారిపేట మత్స్యకార కుటుంబాలలోని మహిళలకు ప్రత్యాంమ్నాయ మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంపొందించుకొనుటకు అవసరమైన బాటలను వేస్తున్నామని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణ రావు తెలిపారు. అంతర్జాతీయంగా రుజువైన సముద్రపు నాచు పెంపకాన్ని దివీస్ యాజమాన్యం పూర్తి ఆర్థిక సహకారంతో మంగమారిపేట నందు ప్రారంభించగా అది మంచి ఫలితాలను అందించిందని నేడు 2వ పంటను బయటకు తీసి అందులో కొంత భాగాన్ని మళ్ళీ సీడ్ రూపంలో తిరిగి 3 వ పంట మొదలు పెడతారని భీమిలి మండలం ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఈశ్వర్ రాజు తెలిపారు. 2వ పంటను 900 కేజీలతో 180 వలల ద్వారా 30 రాఫ్ట్ లకు కట్టి సముద్రంలో మంగమారిపేట ప్రాంతంలో కొద్దిదూరంలో పెంచగా అది మంచి ఫలితాలను అందించిందని అందులో కొంత భాగం సీడ్ కోసం తీసి పంటను అమ్మడం ద్వారా వచ్చిన డబ్బును అందరూ సమానంగా పంచుకుంటామని అయోధ్యరామ బృంద మత్స్యకార మహిళలు సంతోషంతో మత్స్యశాఖ అధికారులకు తెలియజేశారు. దివిస్ లేబరేటరీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు ఎంతమంది మహిళలకైనా ఇటువంటి సముద్రంలో పెంపకం ద్వారా లబ్ధి చేకూర్చటానికి తమ వంతు సహకారం అందిస్తామని, మంగమారిపేట నుండి రామాద్రి వరకు ఉన్న సముద్ర తీర ప్రాంతాన్ని వినియోగించుకుంటూ మహిళలకు జీవనోపాదులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మత్స్యశాఖ డైరెక్టర్ లక్ష్మణరావు, డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు సిబ్బంది దివిస్ సిఎస్ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్థానిక కీటిన్ పేట దరి ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ను ఆలయ ట్రస్టిస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలను ఈనెల 29 వ తేదీ బుధవారం నుండి మే నెల 4 వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్టిస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, వి.తాతాజీ, కృష్ణా మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022